


శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## బెల్ట్‌షాపుపై దాడి, మద్యం బాటిళ్ళు పట్టుకున్న పోలీసులు



**సంగం అక్టోబర్ 24 ప్రభాతవార్త** సంగం బస్టాండ్ సెంటర్‌లో బెల్ట్‌షాపుపై ఎస్ఐ రాజేష్ దాడి నిర్వహించారు. బెల్ట్‌షాపులో అక్రమంగా విక్రయిస్తున్న పది మద్యం బాటిళ్ళును స్వాధీనం చేసుకున్నారు. శివయ్య అనే వ్యక్తిపైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండలంలో పలు గ్రామాలలోబెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు బాహాటంగా చెబుతున్నారు. పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు తమదైన సైలిలో నిఘా పెడితే బెల్ట్‌షాపులు నిర్వాహకుల ఆటకట్టించవచ్చు.

## మంత్రి లోకేష్‌ను సన్మానించిన మాజీ భీమా మిత్రలు



**కోవూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త** : మంగళగిరి లోని విద్యాశాఖ మంత్రి లేకేష్‌బాబు కార్యాలయంలో గతంలో సంఘమిత్రలో పనిచేస్తూ ప్రస్తుతం మాజీలు అయిన భీమా మిత్రలు సుజాత ఆధ్వర్యంలో ఆయనను కలిసి శాలువా, బొకేలతో సత్కరించారు. తెలుగుదేశం అధికంరలోకి వస్తే తిరిగి భీమామిత్రలకు అవకాశంకల్పిస్తామని గతంలో హామీ ఇచ్చారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు ఆయన స్పందిస్తూ భీమా మిత్రలకు తగు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. శర్వాణి, మేరీ, భారతి, దిశా, నాగభూషణమ్మలు ఉన్నారు.

## వైసిపి అధికారి ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డికి
### బట్టా ప్రవల్లిక దంపతుల అభినందనలు



**బుచ్చి అక్టోబర్ 24 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని వైసిపి అధికారప్రతినిధిగా నియమించడంతో బుచ్చిరెడ్డిపాళెం వైసిపి యువజన విభాగం అద్యక్షులు బట్టా విల్సన్, జిల్లా విజిలెన్స్ మోనటరింగ్ కమీటి మెంబర్ బట్టా ప్రవల్లిక కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితో ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు.

## పశుగణన వాల్ పోస్టర్ విడుదల



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** జిల్లాలో అక్టోబర్ 25వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు పశుగణన జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ రూపొందించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు. పశుగణన సిబ్బంది నెల్లూరు జిల్లాలోని ప్రతి గడపకు వచ్చి విషయసేకరణ గావిస్తారని, మీ ఇంటికి వచ్చే విషయ సేకరణ దారులకు పశువుల సమగ్ర సమాచారం అందించాలని కోరారు. పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె. రమేష్ నాయక్ మాట్లాడుతూ పశుగణన భారతదేశం అంతటా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందన్నారు. సాధారణంగా అన్ని సాధుజంతువుల యొక్క వివరాలు అనగా గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, గాడిదలు, ఒంటెలు, ఏనుగులు, కుక్కలు, కుందేళ్ళు, పక్షిజాతులైన కోళ్ళు, బాతులు, ఇతర పెంపుడు జంతువుల వివరాలు గణన చేస్తారన్నారు. అందువల్ల మీ ఇంటికి వచ్చే విషయసేకరణదారునికి మీ పశువులు, పెంపుడు జంతువుల సమగ్ర సమాచారం అందించి తద్వారా పశు సంవర్ధకశాఖ పథకాల రూపకల్పనకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు టి. సోమయ్య, ఎం. నాగమణి, రామచంద్రారెడ్డి, మంజునాథ్ సింగ్ పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్‌పై రెవెన్యూ, పోలీసు అధికారులు దాడులు
### 12 మంది వ్యక్తులపై కేసు నమోదు



**సైదాపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త** మండల పరిధిలోని రామసాగరం పంచాయతీ పరిధిలో మైనింగ్ లీజు గడువు ముగిసిన శ్రీనివాసపద్మావతి మైన్‌పై రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస పద్మావతి మైన్‌లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఖనిజాన్ని వెలికి తీసేందుకు సిద్ధంగా ఉన్న ఇక ఇటాచ్, ఒక జేసీబీ రెండు టిప్పర్లను పట్టుకుని సీజ్ చేశారు. తహశీల్దార్ రమాదేవి మాట్లా డుతూ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా శ్రీనివాస్ పద్మావతి మైన్‌లో అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహించేందుకు సిద్దంగా ఉన్న వాహనాలను స్థానిక వీఆర్వో ఇచ్చిన సమాచారం మేరకు పోలీసు శాఖతో కలిసి సంయు క్తంగా దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో ఒక జేసీబీ, ఒక టిప్పర్ రెండు ఇటాచీల ను పట్టుకుని పోలీసులకు అప్పగించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాహనాలను సీజ్ అక్రమమైనింగ్ నిర్వహిస్తున్న అమర్నాథ్‌రెడ్డి, మరో 11 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వి ఆర్ మున్సిపల్ కళాశాలను సందర్శించిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** : నెల్లూరు నగరపాలక సంస్థ ద్వారా నిర్వహిస్తున్న వి.ఆర్ మున్సిపల్ జూనియర్ కళాశాలను మేయర్ స్రవంతి జయవర్ధన్ గురువారం సందర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి కళాశాల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వి.ఆర్ మున్సిపల్ జూనియర్ కళాశాలను మేయర్ స్రవంతి జయవర్ధన్ అక్కడి అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడి కళాశాల నిర్వహణ, సౌకర్యాలు వంటి అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ అందరూ బాగా చదివి మీ తల్లిదండ్రులకు, నగరపాలక సంస్థకు మంచిపేరు తీసుకరావాలని, మీకు ఎటువంటి సహకారం కావాలన్నా నన్ను అడగండి అని తెలిపారు. విద్యార్థులు మాకు త్రాగునీరు కి కొంత ఇబ్బంది ఉంది అని మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే త్రాగునీరు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు మేయర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆశయాలకు తూట్లు



**బుచ్చి అక్టోబర్ 24 ప్రభాతవార్త** రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 8 ఇసుక టిప్పర్లను బుచ్చిరెడ్డిపాళెం సిఐ శ్రీనివాసులురెడ్డి అదుపులోకి తీసుకున్నారు. ఈ టిప్పర్లు నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాళెం, బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మినగల్లు గ్రామాల నుండి రాత్రి తరలిపోతుండగా సిఐ అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వం కేవలం ఎద్దల బండ్లుకి, ట్రాక్టర్లకు మాత్రమే ఇసుక ఉచితం అని చెబుతుంటే ఆ నిబంధనలకు నీళ్ళు వదలి బుచ్చిరెడ్డిపాళెం మండలంలో మినగల్లు గ్రామం నుండి, అలాగే నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాళెం నుండి టిప్పర్లతో ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలిపోతుంది. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అవినీతి రహిత కోవూరు నియోజకర్గంగా తయారు చేయాలని ఆమె తపన పడుతుంటే ఇలా రాత్రి సమయంలో ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిపోతుంది. ఎమ్మెల్యేగారు దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.



## గ్రంథాలయం తనికీ



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 24, ప్రభాతవార్త** మండల కేంద్రంలో గంథాలయాన్ని జిల్లా కార్యదర్శి కుమార్ రాజా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులన్నీ సక్ర మంగా ఉండడంతో కొడవలూరు గ్రంథాలయ అధికారి రాజేశ్వరి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని అనుమతులను నిబంధనల మేరకు సకాలంలో మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని శంకరన్ హాలులో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్మెంటు ప్రోగ్రాం మొదలైన అంశాలను జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్ వివరించారు. ఈ సంరద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయా శాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల నిర్వాహకులు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని పత్రాలు సమర్పించి అనుమతుల కోసం దరఖాస్తు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎన్ని దరఖాస్తులు ఎంత కాలం నుంచి పెండింగ్‌లో ఉన్నాయో పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. గోల్డ్, ప్రింటింగ్, రెడిమేడ్ క్లస్టర్ డెవలప్ ప్రోగ్రాంపై దృష్టిసారించాలన్నారు. చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పిఎంఈజిపి రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎపిఐఐసి జడ్ఎం శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్, ఇరిగేషన్, ఎస్ఈ దేశ్‌నాయక్, డిటిసి చందర్, ఎపిఎంఐపిడి శ్రీనివాసులు, ఆర్డీవో అనూష, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

## పార్కులను ప్రజలకు అందుబాటులో ఉంచాలి-కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాల్లో పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనులు పర్యవేక్షణలో భాగంగా స్థానిక 27వ డివిజన్ రిత్విక్ ఎన్ క్లేవ్ ఏరపాంతంలోని పార్కును గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక పార్కుకు సమీపంలో ఉన్న నగరపాలక సంస్థ ఖాళీ స్థలాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులో ఉంచాలి సూచించారు. అనంతరం గాంధీ నగర్ పార్కు, పినాకినీ అవెన్యూ పార్కు, వేపదొరువు, బాలా. ఈ నగర్ పార్కులను కమిషనర్ సందర్శించారు. అన్ని పార్కులను అభివృద్ధి చేసి, అవసరమైన వాటిలో ప్రహరీ గోడలు, గేట్ల నిర్మాణాలు చేసి వాచ్‌మెన్ లను నియమించాలని కమిషనర్ పేర్కొన్నారు. పార్కులలో చిన్న పిల్లలకు ఆహ్లాదాన్ని అందించే మొక్కలు పచ్చదనం విద్యుత్ వెలుగులు, ఫౌంటెన్లు, అన్ని క్రీడా వసతులతో పాటు, వ్యాయామ సామిగ్రిని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. గాంధీ నగర్ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గుర్తించిన కమిషనర్ సంబంధిత సూపర్వైజరు, ఇన్స్పెక్టర్, కార్యదర్శిలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ముత్తుకూరు రోడ్డు కూడలి ఫ్లై ఓవర్ కింద పచ్చదన్నాని పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మినీ బైపాస్ లోని నుడా పార్కులో అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి. ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. పార్కును ఆక్రమించుకుని కట్టిన శాశ్వత తాత్కాలిక నిర్మాణాలను తొలగించి ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరప్షన్‌లో రాష్ట్రంలోనే నెంబర్ వన్ సోమిరెడ్డి : మాజీ మంత్రి కాకాని



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో మద్యం షాపుల యజమానుల వద్ద భారీగా సోమిరెడ్డి, ఆయన కుమారుడు దోపిడికి అడ్డు అదుపు లేకుండాపోతుందని సర్వేపల్లి మాజీ శాసన సభ్యులు మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు డైకాస్ రోడ్డులోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు మద్యం షాపులపై ఎమ్మెల్యేల జోక్యం సరైనది కాదని చెబుతున్న సర్వేపల్లిలో యదేచ్ఛగా మద్యం షాపుల యజమానులపై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆయన కుమారుడు దందాలు చేస్తున్నారని తెలిపారు. సర్వేపల్లిలో టిడిపికి పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు అండగా నిలిచేందుకు వారికి ఆర్థిక సాయం చేసేందుకు మద్యం షాపులు బెల్ట్ షాపులు వారి వద్ద భారీ మొత్తంలో సోమిరెడ్డి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలా దండిన డబ్బుల్లో ఒక్క రూపాయి కూడా నాయకులకు, కార్యకర్తలకు చేరలేదని మొత్తం సొమ్మును సోమిరెడ్డి ఆయన కుమారుడు దోచేశారంటూ ఎద్దేవా చేశారు. మిగతా నియోజకవర్గంలో లేని సంస్కృతి కేవలం సర్వేపల్లిలో మాత్రమే జరుగుతుందని దీనిపై చంద్రబాబు నాయుడు వాస్తవాలను గ్రహించి ఇక్కడ అవినీతి జరుగుతుందో లేదో విచారణ జరిపించాలని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

## కావలి నియోజకవర్గంలో 50 శాతం సభ్యత్వాల లక్ష్యంగా పాటుపడదాం

### టిడిపి పార్టీ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటా
### టిడిపి కుటుంబ సభ్యులకు పెద్దదిక్కు మన చంద్రబాబు ఎమ్మెల్యే





**కావలి, అక్టోబరు 24 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లలో 50 శాతం ఓటర్లు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకోవడమే లక్ష్యంగా పెట్టుకుని అందరం పాటుపడదామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్‌రెడ్డి-నారాయణ కళ్యాణమండపంలో గురువారం జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన, శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిక్కిరిసిన టిడిపి నాయకుల, కార్యకర్తలనుద్దేశించి ఎమ్మెల్యే దగుమా టి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపును ఒక అదృష్టంగా భావించి ఆయన సంతృప్తి చెందేలా ప్రతి ఒక్కరం సభ్యత్వ నమోదును చేపట్టి ప్రశంసలు అందుకుందామన్నారు. అనుకోని ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే సొంత వారే పట్టించుకోని ఈ రోజుల్లో చంద్రబాబు ఇంటి పెద్దదిక్కుగా తమ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా వుంటారని తెలిపారు. సభ్యత్వ నమోదు తీసుకున్న వ్యక్తి చనిపోయిన వెంటనే మట్టి ఖర్చుల కింద 10 వేల రూపాయలు ఇవ్వడమే కాకుండా 5 లక్షల ప్రమాద బీమా అందజేస్తారని తెలిపారు. కావలి నియోజకవర్గానికి తాను ఒక సేవకుడ్ని మాత్రమేనన్నారు. ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా వుంటానన్నారు. ప్రతి కార్యకర్త ఆర్థికంగా ఎదగడానికి ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. త్వరలోనే కార్యరూపం దాల్చనున్నదన్నారు. ప్రతి నిత్యం పార్టీ శ్రేణులకు ఉదయం 9 నుండి రాత్రి 11 వరకు అందుబాటులో వుంటూ సమస్యలు పరిష్కరిస్తూనే వున్నానన్నారు. ఇలాగే కొనసాగిస్తానన్నారు.

**ఈ నెల 26వ తేది నుండి సభ్యత్వ నమోదు...**


ఈ నెల 26వ తేది నుంచి చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు ముందుండి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. ప్రతి ఒక్కరిని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా చేర్చుకోవడానికి కృషి చేయాలన్నారు. అధిక సభ్యత్వాలు చేసిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ, ఐటి మంత్రి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సహాయ సహకారాలతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఊహించని రీతిలో పెద్దఎత్తున అభివృద్ధి జరగబోతుందన్నారు. కావలిని కనకపట్నంగా మారుస్తానన్నారు. అభివృద్దే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, కావలి రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, దగదర్తి మండల అధ్యక్షుడు అల్లం హనుమంతరావు, అల్లూరు మండల అధ్యక్షుడు బండి శ్రీనివాసులురెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు పోట్లూరు శ్రీనివాసులు, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, ఉపాధ్యక్షులు బీద గిరిధర్, మైనార్టీ సెల్ నాయకులు షేక్ మస్తాన్, సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, ఆప్కాబ్ మాజీ ఛైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, టిడిపి సీనియర్ నేత ప్రాసమణి అన్నదాత మణి, మలిశెట్టి విజయలక్ష్మి, పమిడి రవికుమార్‌చౌదరి తదితరులు పాల్గొని మాట్లాడారు. కావలి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని గెలిపించి సాధించామన్నారు. అలాగే అత్యధిక సభ్యత్వాలు చేద్దామని పిలుపునిచ్చారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా స్థాయిలో అగ్రగామిగా నిలిచేందుకు అందరం అంకితభావంతో, చిత్తశుద్ధితో కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ చిట్టాబత్తిన కార్తీక్ సభ్యత్వ నమోదుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. టిడిపి కుటుంబ సభ్యులతో కళ్యాణమండపం కిక్కిరిసిపోయింది.

## తక్కువ ఖర్చుతో నారాయణ స్ట్రోక్ ప్యాకేజీ



**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా నారాయణ ఆసుపత్రిలో అతి తక్కువ ఖర్చుతో స్ట్రోక్ ప్యాకేజీ పరీక్షలను ప్రారంభించినట్లు మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. గురువారం వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా ఆసుపత్రి ప్రత్యేక స్ట్రోక్ ప్యాకేజీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ గతంలో 50 ఏళ్ల పైబడిన తరువాత ఎక్కువగా ఈ స్ట్రోక్ భారిన పడే వారని, కానీ నేడు వయస్సుతో సంబంధం లేకుండా స్ట్రోక్ భారిన పడుతున్నారని, అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలనే ఆలోచనతో వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్ కాంప్రహెన్సివ్ స్ట్రోక్ ప్యాకేజీని ప్రారంభిస్తున్నామన్నారు. అలాగే మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం చేయాలని, ఇందుకోసం అవగాహన పెంపొందించేందుకు పోస్టర్న్ ప్రారంబిస్తున్నామని తెలిపారు. అనంతరం నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డాక్టర్ ఎన్ఎస్ సంపత్ కుమార్ మాట్డాఉతూ మెదడులోని కొంత భాగానికి రక్తం సరఫరా కాకుండా అంతరాయం ఏర్పడినప్పుడు, ఆ భాగానికి ఆక్సిజన్, పోషక పదార్ధాలు అందకపోవడం వలన ఆ భాగంలోని మెదడు కణాలు నిర్జీవమవడం వలన తత్సంబంధ శరీర భాగాలు పనిచేయకపోవడాన్నే స్ట్రోక్ అంటారని, గుండె పోటు లాగా బ్రెయిన్ స్ట్రోక్ కూడా ఒక అత్యవసర వైద్య స్థితి, స్ట్రోక్ లక్షణాలను సకాలంలో ముందుగా గుర్తించి సరైన చికిత్స లభిస్తే వ్యాధి తీవ్రత తగ్గుతుందని, ఇతర దుష్పరిణామాలు ఉండవని అన్నారు. పని ఒత్తిడి అధికంగా ఉన్న వారు షుగర్, బీపీ సమస్యలతో బాధపడే వారు, 50 సంవత్సరాలు పైబడిన వారు ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని కోరారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్29న వరల్డ్ స్ట్రోక్ డే జరుపుకుంటారని, నారాయణ మెడికల్‌కాలేజీ హాస్పిటల్ సమాజ శ్రేయస్సు దృష్ట్యా అనేక అవగాహన కార్యక్రమాలను చేయడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం రన్ నిర్వహించడం జరిగిందని, అలాగే ఈ సంవత్సరం కాంప్రహెన్సివ్ స్ట్రోక్ ప్యాకేజీని అందిస్తున్నామని, ఈ ప్యాకేజీలో ఉచిత న్యూరాలజిస్టు కన్సల్టేషన్‌తో పాటు ఎమ్మారై స్కానింగ్ 3 టెస్లా 750, కరోటిడ్ డాప్లర్, లిపిడ్ ప్రొఫైల్, ఫాస్టింగ్ ప్లాస్మా గ్లూకోజ్, ఈసీజీ వంటి రూ.5వేలు ఖరీదైన పరీక్షలను కేవలం రూ.2500 అందించడం జరుగుతుందని, ఈ స్ట్రోక్ ప్యాకేజీ అక్టోబర్ నెల 29వ తేదీ నుంచి నవంబర్ 28వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. న్యూరాలజిస్టు సూచించిన వారిని హాస్పిటల్ నందు అడ్మిట్ చేసుకుని ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ఇన్సూరెన్స్ ద్వారా ఉచిత చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ద్వారా 9640100555 నెంబరుకు ఫోన్ ద్వారా సంప్రదించి అపాయింట్‌మెంట్ తీసుకున్న వారు ఉదయం 8గంటల 30 నిమిషాలలోపు సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌గ్రౌండ్ ఫ్లోర్‌ని హెల్ప్ డెస్క్ నందు తమ అపాయింట్‌మెంట్‌ను నిర్ధారించుకోవాలని, ఇందుకోసం తమవెంట ఆధార్, ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ కార్డు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్కాంత్, న్యూరాలజిస్టు డాక్టర్ అనూష, హాస్పిటల్ ఏజీఎం, ఏసీ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు కాకుటూరు కోటారెడ్డి మృతి తీరని లోటు



ముత్తుకూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త ముత్తుకూరు మండలం పిడతాపోలూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కాకుటూరు కోటారెడ్డి భౌతికకాయానికి సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటారెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోటారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు మరోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. సోమిరెడ్డితో కలిసి ముత్తుకూరు మండల పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈదు రామ్మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## రక్తదానం ప్రాణంతో సమానం కృష్ణపట్నం సర్కిల్ సిఐ రవి నాయక్



**ముత్తుకూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** రక్తదానం ప్రాణంతో సమానమని కృష్ణపట్నం సర్కిల్ సిఐ రవి నాయక్ అన్నారు. బుధవారం ముత్తుకూరు మండలంలోని షాదీ మంజుల్‌లో అమరవీరుల సంస్కరణ జయంతులు పురస్కరించుకుని కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. యువత పెద్ద ఎత్తున వచ్చి రక్తదాన చేయడం చాలా సంతోషదగ్గ విషయమని ఆయన తెలిపారు. ఈ శిభిరాన్ని ఏర్పాటు చేసిన ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పలం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ నీలం రాంబాబు, శంకర, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన చలపతిరావు



కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 24, ప్రభాతవార్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కూమార్ రెడ్డిని నెల్లూరులోని తన నివాసంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ చలపతిరావు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కుడితిపాలెంలో సెక్రటరీ, వీఆర్వో, సచివాలయ సిబ్బందితో టీడీపీ నాయకుల పరిచయ కార్యక్రమం



**ఇందుకూరుపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త** మండలంలోని కుడితిపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందిని పరిచయం చేసుకుని స్వీట్స్ పంపిణీ చేశారు. గ్రామాభివృద్ధిలో అందరం కలిసి పనిచేయాలని మాట్లాడటం జరిగింది. సెక్రటరీతో కుడితిపాలెంలో వాటర్ సమస్య మాట్లాడటం అన్ని విషయాలు సానుకూలంగా మాట్లాడటం జరిగిందని టీడీపీ నాయకులు తెలిపారు. గ్రామాభివృద్ధి కలిసి చేసుకుందామని చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, సెక్రటరీ, గ్రామ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ అప్పాని శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు, మాజీ ఉప సర్పంచ్ మెట్టా శ్రీనివాసులురెడ్డి(ఎంఎస్ఆర్), మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, గ్రామ యూత్ అధ్యక్షులు దొడ్ల మల్లిఖార్జున (డీఎంకే), వీరారెడ్డి, కోదండరామిరెడ్డి, చెన్నయ్య, ప్రవీణ్, రామ్‌మోహన్, సుబ్బారావు, శీనయ్య పాల్గొన్నారు.

## రేపు కొత్త వంగల్లులో గ్రామ సభ



విడవలూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త మండలం కొత్త వంగల్లు సచివాలయంలో రీ సర్వే గ్రామ సభ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరుగుతుందని తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి తెలిపారు. రీ సర్వే నెంబర్, విస్తీర్ణం నమోదులో తప్పిదాలు జరగకుండా ఉండేందుకు గ్రామ సభ ఏర్పాటు చేయడం ప్రతి రైతు వారి భూముల సంబందించి హాజరై పరిష్కారం చేసుకోవాలని తెలిపారు.

## నగరంలో దారుణ హత్య

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 24, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో వేదయపాలెం పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో గురువారం సాయంత్రం ఓ యువకుడిని దారుణంగా హత్య చేసిన సంఘటన నగరంలో సంచల రేపింది. వివరాల్లోకి వెళితే స్థానిక అయ్యప్ప గుడి దేవస్థానం ఎదురుగా షేక్ బాబు అనే వ్యక్తి మెకానిక్ దుకాణం నిర్వహిస్తున్నాడు. అతని దుకాణంలో స్థానిక ఇందిరమ్మ కాలనీకి చెందిన షేక్ ముక్తియర్ అలియాస్ మోటు (38) పనిచేస్తున్నాడు. ముక్తియార్ వ్యసనాలకు బానిసై మద్యం తాగి తరచూ దుకాణం వద్ద నానా యాగి చేస్తుండేవాడు. ఈ క్రమంలో బాబు అతన్ని పలుమార్లు హెచ్చరించాడు. కానీ అతనిలో ఎటువంటి మార్పు లేకపోవడంతో గురువారం సాయంత్రం కూడా ఇదే తరహాలో దుకాణం వద్ద వాగ్వాదం చేస్తున్న ముక్తియార్ కళ్ళలో కారం చల్లి బాబు ఇనుపరాడ్డుతో దాడి చేశాడు. తీవ్రగాయాల పాలై ముక్తియార్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వేదయపాలెం పోలీస్ స్టేషన్ సిఐ కిషోర్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ముద్దాయి బాబు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# దోచుకో... దాచుకో...సోమిరెడ్డి దినచర్య

### వైకాపా నాయకుల సంయుక్త ఆరోపణ



**పొదలకూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** నిత్యం నిద్రలేచినప్పటి నుండి అర్ధరాత్రి వరకు ఎక్కడ దోచుకుందామా.. వాటిని భద్రంగా దాచుకుందామా అనే దినచర్యతోనే సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన పదవిని ఉపయోగించుకుంటున్నారని పొదలకూరు వైసిపి నాయకులు సంయుక్త ఆరోపణలు చేసారు. పట్టణంలోని గురువారం వైసిపి పార్టీ కార్యాలయంలో జిల్లా వైసిపి పార్టీ ముస్లీం కార్యదర్శి అంజాద్ బాషా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సోమిరెడ్డి సిఎంఈవై మినిస్టర్‌గా ఉన్నప్పుడు దిగజారి క్రికెట్ కిట్లు కూడా అమ్ముకున్న చరిత్ర ఆయనది అని కాలక్రమేనా మరి ఒకసారి మంత్రిగా వున్నప్పుడు వ్యవసాయ శాఖకి ఆయన మంత్రిగా వెలగబెట్టినప్పుడు రైతులను పీల్చిపిప్పి చేసాడని రైతు రథాలను కూడా దోచుకున్నాడని, మిలర్ల దగ్గర ముడుపులను దోచుకున్నాడని అంతటి ఘన చరిత్ర గల సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ రోజు జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గురించి అక్కడక్కడ నిత్యం సంభోదిస్తూ అనేక ఆరోపణలు చేస్తూ సునాకానందం పొందుతున్నాడని అంజాద్ భాషా ఆరోపించారు. అదే విధంగా 52 అక్రమ లేఔట్ అంటున్నారని స్వర్ణ లేఔట్ గురించి మాట్లాడుతూ స్వర్ణ లేఔట్‌కు సంబంధించి అమ్మింది మావాళ్లు కొన్నది ఎవరు? మీ వాళ్లే కదా మీ దగ్గర ఉన్నారు కదా వాళ్ళ మీద కేసులు పెట్టారు కదా వాళ్ళు మంచోళ్ళారా మీ ఆదరణలోకి వస్తే మాత్రం వాళ్ళు మంచోళ్ళు మీకు ముడుపులు ఇస్తే మాత్రం వాళ్ళు మంచోళ్ళు లేకుండా చెడ్డోళ్ళు మా నాయకుడు ఉన్నారు కదా వాళ్ళ మీద ఎంక్వయిరీ 52లో ఓట్ల మీద చెప్పారుగా మాట్లాడారు కదా 52లో లే అవుట్ల ఎంక్వైయిరీ చేయడం అని అన్నారు. అధికారం మీ చేతిలో ఉంది కదా పొలాలు అలాగే అసైన్మెంట్ పొలాలకు సంబంధించి మా నాయకుడు ఏదో లేని వాళ్ళకి ఇచ్చారని మీరు మీ అనుచరులను ప్రెస్ మీట్ పెట్టి మరీ వాదిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, పొదలకూరు ముస్లీం యువ నాయకుడు ఖాదర్ భాషా, పొదలకూరు ఆర్యవైశ్య సంఘం వైసిపి ప్రతినిధి ఆకులూరు హేమంత్, పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, పెద్దమళ్ళు రమణారెడ్డి, వాకాటి శివారెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, ఎస్‌సి నాయకుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ బాపిరెడ్డికి ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రులు కాకాణి, మహిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుర్రా



గుడ్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త మండలంలోని బుర్రగుడ్లూరు మండలం జిల్లా పరిషత్ సభ్యులు బాపిరెడ్డి మృతిచెందడంతో పెద్దకర్మ గురువారం జరిగింది. పెద్దకర్మకు నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి వర్యులు మానుగుంట మహిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌లు హాజరై నివాళులర్పించారు. వారి కుమార్తెను ఓదార్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గుడ్లూరు ఎంపీపీ పులి రమేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ లోకల్ కొండయ్య, గుడ్లూరు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కాపులురు కృష్ణ యాదవ్, కన్వీనర్ వైఎస్సార్‌సీపీ ద్వాదల్ కిషోర్, వైఎస్సార్‌సీపీ మండల స్థాయి నాయకులు వెంకటేశ్వర్లు, కంపర సాంబశివరాజు, గొర్ల రమేష్, చాకిరి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నక్కల రామకృష్ణ, వైసీపీ ప్రచార కమిటీ జిల్లా సభ్యులు జిల్లా రమణయ్య, మండల స్థాయి నాయకులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్య సాధనే కూటమి ప్రభుత్వ ధ్యేయం




- కొత్తపేటలో పల్లె పండుగ
- సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీడీఓ వెంకటేశ్వరరావు

**గుడ్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** గ్రామ స్వరాజ్య సాధనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని గుడ్లూరు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం గుడ్లూరు మండలం కొత్తపేటలో పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.11.33 లక్షలతో రెండు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎంపీడీఓ వెంకటేశ్వరరావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విస్తృత కృషి చేస్తున్నారని తెలిపారు. గుడ్లూరు మండలంలో రూ.3కోట్ల సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు చేప్పటినట్లు తెలిపారు. నియోజకవర్గంలో దాదాపు రూ.30 కోట్లకు పైగా నిధులతో సీసీ రోడ్లు, ప్రహరీలు, అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో నూరుశాతం సీసీ రోడ్ల నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్- గ్రామీణా బివృద్ధి శాఖ మంత్రి వవన్ కళ్యాణ్ విస్తృత కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అమ్మనబ్రోలు గంగయ్య, జాజుల కొండయ్య, సింగమనేని సుబ్బానాయుడు, పొదిలి వెంకటేశ్వర్లు, తాటిపర్తి రామకృష్ణ, జాజులు మాల్యాద్రి, రావులపల్లి మాల్యాద్రి, ప్రభాకరరావు, గొత్తులమోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ తాటిపర్తి వంశీ, గొత్తల బ్రహ్మయ్య, గొత్తుల నరసయ్య, తాటిపర్తి మాధవ, తాటిపర్తి మహేంద్ర, బంకా పూర్ణ చంద్రరరావు, అమ్మనబ్రోలు మల్లిఖార్జున, కొండయ్య, పాల్గొన్నారు.

## తండ్రి ఆశయ సాధన కోసమే ప్రత్యక్షరాజకీయాల్లో కి వచ్చిన షర్మిల




**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** జన్మనిచ్చిన తల్లిని, తోడబుట్టిన చెల్లిని ఇబ్బందులకు గురి చేసిన ఆమె సోదరుడు పాపాలను మూట గట్టుకున్నాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి నెల్లూరు నగరంలోని స్థానిక జర్నలిస్ట్ భవన్ ప్రెస్ క్లబ్లో గురువారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ షర్మిలను పొలిటికల్ గా సరెండర్ చేసుకోవడానికే పాల్పడుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోందన్నా రు.స రస్వతీ పవర్ అండ్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆస్తులను భారతి పేరుతో సొంతం చేసుకోవాలనుకునే కుట్రలో భాగంగానే వైయస్ షర్మిల పై ఆస్తుల వవవకం అడుగుతోందని ఆరోపణలు చేయడం తగదని హెచ్చరించారు. తల్లి చెల్లికి ఇచ్చిన ఆస్తులకు సంబంధించిన గిఫ్ట్ డీడ్ లను రద్దు చేయమని నిన్న ఎస్.టీ.ఎల్ ఫిర్యాదు చేయడం ఎంతవరకు న్యాయమో ఆయనే చెప్పాలని ప్రశ్నించారు. ఓట్ల కోసం నా తల్లి, నా చెల్లి, నా అక్క, నా తండ్రి, నా అన్న అంటూ రాజకీయ ప్రస్థానం సాగించిన షర్మిల సోదరుడు సొంత తల్లి, చెల్లికి మాత్రం ఇబ్బందులను పెట్టడములో ఏ మాత్రం ఆలోచించడం లేదనే విషయం ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

## అత్యంత వైభవంగా ముగిసిన పోలేరమ్మ జాతర

**సైదాపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త** సైదాపురం గ్రామ శక్తిస్వరూపిని శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మ వారి జాతర మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా గురువారం ముగిసింది. అమ్మవారిని స్థానిక ప్రజలు గ్రామస్తులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు అమ్మవారిని సాగనంపు కార్యక్రమం నిర్వహించారు. ఈ జాతర మహోత్సవంలో అధిక సంఖ్యలో ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## నిబందనలు పాటించని మద్యం షాపులను తొలగించాలి

### ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఏఐవైఎఫ్ నాయకులు ధర్నా

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 24, ప్రభాతవార్త** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ తీసుకొచ్చి రాష్ట్ర వ్యాప్తంగా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా పెట్టిన మద్యం షాపులను వెంటనే తొలగించాలని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా డిమాండ్ చేశారు. ప్రభుత్వ మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ గురువారం ఎక్సైజ్ ఆఫీస్ ఎదుట ఏఐవైఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం కన్నా నాణ్యమైన మధ్యాన్ని అతి తక్కువ ధరలకు ఇస్తానని మద్యం టెండర్లు వేసి ప్రార్థన మందిరాలు ఒడి ఇళ్ల మధ్యలో ఎక్కడపడితే అక్కడ నిబంధనలకు వ్యతిరేకంగా బ్రాందీ షాపులు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ఎక్సైజ్ అధికారులు, వ్యాపారస్తులతో కుమ్మక్కై బ్రాందీ షాపులకు గుడి, బడి, మసీదు, చర్చ్, ఇల్లు ఏది చూడకుండా అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం మద్యం నుంచి వచ్చే ఆదాయాన్ని ప్రధాన వనరులుగా చెప్పడం సిగ్గు చేటని, ఆదాయం పెంచే మార్గాన్ని వేరే రూపంలో చూడాలని హితవు పలికారు. నిబందనలకు వ్యతిరేకంగా పెట్టిన బ్రాందీ షాపులనువెంటనే తొలగించాలని, లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురవుతారని హెచ్చరించారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సానవాజ్ సంఘీభావం తెలి పారు. ఏఐవైఎఫ్ నాయకులు గౌస్ భాషా, సర్దార్, బాదుల్లా, అహ్మద్, కరిముల్లా, కలీం, షాజహాన్, సలీం, ఖాన్స, బాబయ్య, సాప్జాన్ షబ్బీర్, పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాలు కోసం స్థలం కేటాయించండి



**బుచ్చి అక్టోబర్ 24 ప్రభాతవార్త** బు చ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ లోని నాలుగోవవార్డు లో బాలకృష్ణా గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల వెనుకవైపు గల ఖాళీ స్థలమును క మ్యూనిటీ హాలు కోసం కేటాయించా లని కోరుతు వైసిపి నాయకులు వి ల్సన్ తదితరులు కమీషనర్ చంద్రశేఖ ర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అంబేద్కర్ నగర్ మరియు బాలకృష్ణ గిరిజన కాలనీ నివాసులకు ఎన్నో సంవత్స రా లుగా కమ్యూనీటి హాల్ లేక ఇబ్బందులు పడుతున్నారని కమీ షనర్ స్పందించి దానిని కమ్యూనీటి హాల్‌కి కేటాయించాలని కోరారు.ఈకార్యక్రమంలో దయా కర్,సుబ్బారావు, శ్రీకాంత్,శ్రీనివాసులు, వసంత్, శివ,పవన్, నరేంద్ర, రమణ తదితరులున్నారు.

## ఉపాధి హామీ పథకం కింద పనిదినాల్ని పెంచాలి



**బిట్రగుంట, అక్టోబరు 24 ప్రభాతవార్త** ఉపాధి హామీ పథకం కింద పనిదినాలు పెంచి నాణ్యవంతమైన పనులు చేప ట్టాలని ఉపాధి హామీ పథకం జిల్లా ప్రా జెక్టు డైరెక్టర్ గంగాభవాని ఆదేశించారు. మండల ఉపాధి హామీ పథకం కార్యాల యంలో గురువారం నియోజకవర్గ స్థాయి ఉపాధి హామీ పథకం ఎపివోలు, క్షేత్ర స్థాయి సిబ్బందితో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామసభలలో గుర్తించిన పనులన్ని ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనిదినాల సంఖ్య పెంచడమే కాకుండా నాణ్యతగా పనులు చేపట్టాలన్నారు. పనుల మంజూరులో గ్రామాలలో మౌలిక వసతుల సదుపాయాన్ని మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు ఆయా మండలాలలో జరిగిన పనుల విధానంపై ఆమె సమీక్షించారు. ఉపాధి హామీ పనులలో జాబ్‌కార్డు వున్న వారందరికి పని కల్పించాలని, అక్రమాలు జరిగితే కఠిన చర్యలు వుంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎపిడి మృదుల, బోగోలు, అల్లూరు, దగదర్తి, కావలి రూరల్ మండలాల ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎల్‌కెఆర్ విశ్వోదయ బాలుర పాఠశాలలో ఎంఇవోలు తనిఖీ



**కావలి రూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డాక్టర్ లక్ష్మికృష్ణారావు విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలను కావలి మండల విద్యాశాఖాధికారులు బండి గోవిందయ్య, సి.హెచ్.వెంకట సుబ్బయ్యలు గురువారం మధ్యాహ్న భోజన సమయంలో తనిఖీ చేశారు. ఈ పాఠశాలలో ఆన్‌లైన్‌లో నమోదైన విద్యార్థులను వరుస క్రమంలో వుంచి వారికి మధ్యాహ్న భోజనం పెట్టించారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం పెట్టడం గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాశాఖాధికారులు విద్యార్థులకు కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ద్వారకానాథ్ చౌదరి, ఉపాధ్యాయులు జి.కళ్యాణి, సి.హెచ్.బ్రహ్మయ్య, ఎస్.కె.షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కావలి రూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త** కావలి ముస్సిపాల్టీ ముసునూరు రెవెన్యూ పరిధిలోని బట్లదిన్నె గ్రామానికి వెళ్లే దారికి ఎదురుగా పడమర వైపు జాతీయ రహదారి రైల్వే ట్రాక్ మధ్యన కాలిబాటలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు ముసునూరు గ్రామ విఆర్వో రాగిపూడి సింగరయ్య సమాచారం మేరకు బట్లదిన్నె



గ్రామానికి వెళ్లే దారి ఎదురుగా పడమర వైపు జాతీయ రహదారి రైల్వే ట్రాక్ మధ్య కాలిబాటలో సుమారు 45-50 సంవత్సరాల వయసు గల పురుషుడు మృతి చెంది గుర్తు పట్టలేని విధంగా వున్నాడని తెలిపారు. నలుపు రంగు చొక్కా, నాచు కలర్ లోయర్ ధరించి వున్నట్లు తెలిపారు. ఈ వ్యక్తి సుమారు 3-4 రోజుల కిందట చనిపోయి వుండవచ్చని తెలిపారు. ఈ వ్యక్తి వివరాలు తెలియలేదని తెలియజేశారు. కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకోసం పంట కాలవ ఏర్పాటు

**కలిగిరి, అక్టోబర్24, ప్రభాతవార్త;** మండల కేంద్ర మైన కలిగిరి పెద్దచెరువు ఆయకట్టుకింద కాలువ వసతి లేక ఇబ్బందులు పడుతున్న రైతులకోసం ప్రభుత్వం పంటకాలువ తీసి రైతుల పక్షాన నిలి చారు.గత కొంతకాలంగా కలిగిరి పెద్దచెరువకింద ఆయకట్టు రైతులు కొందరు తమ పొలాలకు సరైన కాలువ లేక పొలాలపై వచ్చే నీటితో ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వము వచ్చినతరు వా త కొందరు రుఇతులు వెళ్లి నాయకులతో కలవడం తో స్పందించిన మండల కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి యంఎల్‌ఏ సహకారంతోరైతులకోసం కాలువ పనులు చేయించారు. దీనితో రైతులు ఆనందం వ్యక్తంచేస్తూ అడిగిందే తడవుగా తమ పొలాలకు కాలువ ఏర్పాటు చేయించిన ఎంఎల్‌ఏ కాకర్ల సురేష్‌కు, మండల కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిల్లులు లేకుండా వరి విత్తనాలు కొనుగోలు చేయవద్దు

**అల్లూరు, అక్టోబరు 24 ప్రభాతవార్త** అల్లూరు మండలంలోని రైతులు వరివిత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్సు పొందిన వ్యాపారస్తుల వద్ద బిల్లులు తీసుకుని విత్తనాలు కొనుగోలు చేయాలని కావలి వ్యవసాయ శాఖ ఎడి నాగరాజు తెలిపారు. రైతులందరూ నార్లు పోసే సమయం వచ్చినందున లైసెన్సులు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేస్తే వారి వద్ద నుంచి తప్పకుండా రసీదులు తీసుకోవాలని తెలిపారు.ఆ వరి విత్తనాలు తేడా వస్తే



ఆ వ్యాపారస్తుల మీద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేని వ్యాపారస్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలిపారు.వ్యాపారస్తులపై నమ్మకంతో రైతులు కొనుగోలు చేస్తే బిల్లులు లేనందున వారిపై ఎటువంటి చర్యలు చేపట్టలేమని తెలిపారు.అయితే అల్లూరు మండలంలో మాత్రం సరైన అనుమతులు లేకుండా పెద్ద సంఖ్యలో విత్తన వ్యాపారస్తులు విత్తనాలు గ్రేడింగ్ కూడా చేయకుండా కోట్లలో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.

## దత్తసాయి గుడిలో అన్నదానం



**విడవలూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** స్థానిక గ్రామంలో వెలసియున్న శ్రీ దత్తాత్రేయ సాయినాధునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పాలాభిషేకం, తైలాభిషేకం, కుంకుమార్చనలు చేశారు. భక్త భజన మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆల య సేవకులు ఏర్పాటు చేశారు. స్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమం వైభవంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉభయ కర్తలుగా ఆలయ కమిటీ వ్యవహరించారు.

## 36వ వార్డులో వెంటనే నీటి సరఫరా చేపట్టాలి



**కావలి, అక్టోబరు 24 ప్రభాతవార్త** కా వలి పట్టణం వైకుంఠపురం 36వ వార్డు ప్రజలు వారం రోజుల నుండి నీటి సర ఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే నీటి సరఫరాను చేయాలని డి మాండ్ చేశారు. గురువారం ఈ వార్డు ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి తర లివచ్చి ఆర్వో ఇన్‌చార్జ్ కమిషనర్ ఫణికు మార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, ప్రజలు మాట్లాడారు. వైకుంఠపురం పెంకుల ఫ్యాక్టరీ రోడ్డు పక్కన దాదాపు 200 కుటుంబాల పేదలు నివసిస్తున్నారన్నారు. అందరు కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారన్నారు. వారం రోజులుగా నీళ్ల లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్యాంకర్ల ద్వారా పోసే నీళ్లపైనే ఆధారపడి వున్నారన్నారు. ఈ ప్రాంతంలో వున్న చేతి బోరు కూడా చెడిపోయిందన్నారు. వారం రోజులుగా నీరు లేకపోయినా పట్టించుకునే నాధుడే కరవయ్యాడని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నేత వై.కృష్ణమోహన్, వైకుంఠపురం మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం :రైతులు ఆవేదన



**విడవలూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** రైతుల సమస్యలను ఇరిగేషన్ అధికారులు నాయకుల అడుగు జాడల్లో నడుస్తూ ఏసి రూముల్లో పబ్బం గడుపుతూ సమస్యలను గాలికి వదిలేస్తున్నారని రైతులు పోలిరెడ్డి అశోక్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చౌకచర్ల చెరువు కింద ఐదు వేల ఎకరాలు భూమి ఉండగా నాలుగు వేల ఎకరాలు సాగులో ఉంది అయితే ఇరిగేషన్ అధికారులు మాత్రం చెరువు విషయంలో ఏమాత్రం జాగ్రత్తలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు నీటి శాతం ఎంత వరకు ఉంచాలో అంతకుమించితే కలుజు ద్వారా బయటకు పంపాల్సిన పరిస్థితి ఉంది. కానీ 2,3,4 తూములు చెక్కలు లేక ఏడాది అవుతున్నది. దాని వలన చెరువు సాగునీరు దంపూరు కాలువ పై నీరు విడుదల కావడంతో కాలువ కింద ఉన్న రైతుల పొలాలు నీట మునిగి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. త్వరలోనే ఐఏబి సమావేశం జరగబోతుంది. ఇప్పటి వరకు కాలవల్లో పూడిక చెట్లు తొలగించకపోతే ఎలా పంటలు సాగు చేసుకోవాలని ప్రశిస్తున్నారు. రెండు రోజుల్లో ఇరిగేషన్ అధికారులు ఈ సమస్య పరిష్కారం చేయకపోతే స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గిలక రవి, వెంకటేశ్వర్లు, కలిగి గోవర్ధన్ రెడ్డి, పోలిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాగయ్య, శ్రీనివాసులు, కొమ్మిరెడ్డి విజయ్, సుబ్బారెడ్డి, తూపిలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐకి ఘన సన్మానం చేసిన టిడిపి నేతలు



**విడవలూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** స్థానిక ఎస్ఐ పి. నరేష్ ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పార్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి మండల నాయకులు తాత బాలకృష్ణ, రామిశెట్టి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై తెలియజేయడం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ సేవలందిస్తున్నందుకు సంతోషకరమైన విషయం అని ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల సురేష్, మదన్, కుడుముల రాజేష్, ఉప్పునుతల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల రుణాలు రికవరీ చేయాలి



**ఉదయగిరి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గల స్త్రీ శక్తి భవన్లో పొదుపు సంఘాల సభ్యులతో ఏపీఎం కాజా రహమతుల్లా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పొదుపు సంఘాలకు రుణాలను మంజూరు చేయడంలో ఖచ్చితమైన నియమాలను పాటించాలని ఆయన తెలిపారు.అలాగే రుణాలను పొందిన సంఘాల నుండి సకాలంలో రుణాలను రికవరీ చేసి సంబంధిత బ్యాంకులలో జమ చేయాలని వారికి ఐచించారు.పొదుపు సంఘాల సభ్యులతో ప్రతి నెల సమీక్ష సమావేశాలు నిర్వహించబతయాని ఆయన తెలిపారు.అలాగే గ్రామాల్లోని పొదుపు సంఘాలతో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల పరిధిలోని పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కారు బోల్తా తప్పిన ప్రమాదం

**విడవలూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** మండలం వావిళ్ళ గ్రామం నుండి విడవలూరుకు వెళ్లే మార్గం లో కారు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన పటే ల్ నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉద యం 9 గంటల సమయంలో కారు రోడ్డు పక్కన ఉన్న కాలువలోకి అదుపుతప్పి చెట్టును ఢీకొనడం తో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు.



## నెల్లూరు డిఆర్ఓ లవన్న బదిలీ

నెల్లూరు అర్బన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త జిల్లా నూతన జిల్లా రెవెన్యూ అధికారిగా జె. ఉదయ భాస్కరావు నియామకం అయ్యారు. డిప్యూటీ కలెక్టర్‌గా నిర్వహిస్తున్న జె. ఉదయ భాస్కర్ రావు నెల్లూరు డిఆర్ఓగా ప్రభుత్వం నియమించింది. నెల్లూరు జిల్లా రెవెన్యూ అధికారి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న లవన్న బదిలీ అయ్యారు. ప్రభుత్వ బదిలిలలో భాగంగా గురువారం ఆదేశాలు జారీ చేసారు.

## ఎంవీఆర్ సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకం



**కోవూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తమవంతుగా క్రమం తప్పకుండా విద్యాపరమైన వస్తువులను పంపిణీ చేస్తూ ఎం వెంకటేశ్వరరావు వారి హృదయాల్లో మంచిపేరు సాధించుకున్నారని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయిని అరుంధతి తెలిపారు. కోవూరులోని అరుంథతి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గురువారం ఎంవీఆర్ గోదాము అధినేత వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యా వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువు ఒక్కటే కీలకమని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## నేటి నుంచి పశుగణన



**కోవూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, కొడవలూరు మండలాల్లో అకోకటబర్ 24వ తేది నుంచి 2025 ఫిబ్రవరి 25 వరకు నాలుగు నెలల పాటు పశు గణన కార్యక్రమం జరుగుతుందని కోవూరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో గురువారం ఈ పశు గణనకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి ఎనిమిరేటర్లకు పశుగణనకు సంబంధించిన బ్యాగ్, ఇతర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేపడుతున్న ఈ పశుగణన కార్యక్రమం 21వది అన్నారు. ఈ పశుగణన కార్యక్రమం ఆధునిక సాంకేతిక సమాచారంతో ప్రత్యేక యాప్ లో ఈ పశువులకు సంబంధించిన వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ నమోదుకు సంబంధించి ఎనిమిరేటర్లకు, సూపర్‌వైజర్లకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. శుక్రవారం నుంచి వీరంతా వారి వారికి కేటాయించిన గ్రామాల్లో తిరుగుతూ క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి పశువుల సంఖ్య ఎంత ఉంది అనే విషయాలను ఇంటి యాజమాని వివరాలతో పాటు పశువుల వివరాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆ వివరాల్లో పాఇ పశువులు ఎన్ని ఉన్నాయి, జెర్సీ ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు తదితర పాడి పశువులకు సంబంధించిన వివరాలు కూడా ప్రత్యేకంగా సేకరిస్తారన్నారు. అనంతరం సూపర్‌వైజర్లు ఈ పశుగణన కార్యక్రమం కూడా మరలా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఎనిమిరేటర్లకు పశుగణనకు సంబంధించిన కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి సల్మాన్, సజ్జాద్ అహ్మద్, పశు సహాయకులు , తదితరులు ఉన్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు

**కోవూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులు క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని , లేనిపక్షంలో ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందని వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం పెళ్లకూరు కాలనీ ప్రాంతంలో గురువారం ఎఫ్‌డీపీ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్‌లో గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న బలవ



ర్థకమైన పౌష్టికాహారం కూడా క్రమం తప్పకుండా తీసు కోవాలన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ ఆరోగ్య సిబ్బంది సలహాలు, సూచనలు తప్పక తీసుకోవాలన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ఆట పాటలతో కూడిన విద్యను అందించాలి

**కోవూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథ మిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్దులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లోని కార్యకర్తలు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలని ఎంఈ వో-2వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు పంచా యతీలోని ఎన్ఎంఆర్ కాలనీలో ఉన్న ప్రాథమిక పాంశాల, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆ మె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహా రాన్ని క్రమం తప్పకుండా విద్యార్థులకు అందిం చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పాఠ శాలలో విద్యార్థులకు మధ్యా



హ్న భోజనం పథకం అందిస్తున్న ఏజెన్సీలు ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , సీఎంఆర్‌టీ ఉషా, తదితరులు ఉన్నారు.


## గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రసన్న



**లేగుంటపాడు(కోవూరు,) అక్టోబర్ 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామానికి చెందిన గ్రామ దత్తత నాయుడు గునుపాటి గోపాల్‌రెడ్డి ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను గురువారం కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, మల్లకార్జున్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రసాద్‌రెడ్డి, మాత్రారెడ్డి, తదితరులు ఉన్నారు.

## సంఘమిత్ర అధ్యక్షురాలుగా సీహెచ్ రమ్య

**కోవూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :** కోవూరు సంఘమిత్ర నూతన అధ్యక్షురాలిగా పదవ సంఘబంధం అధ్యక్షులు సీహెచ్ రమ్యను సమావేశంలో ఉన్న మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన పొదుపు గ్రూపుల అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవికి ఏకగ్రీవంగా ఎ న్నుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నమస్సుమాంజలి తెలియజేస్తున్నానని, ఈ పథవికి వన్నె తెచ్చేలా దృష్టి పెడతానన్నారు. ఈ సందర్భంగా ఆమెను సంఘమిత్ర కార్యదర్శి ధనమ్మ, ఏపీఎం సుబ్బరాజు, సీసీలు శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు సీసీలు రాము, రాజశేఖర్, చైతన్య బాబు, శోభా, ఎఫ్ఈవో సైదా ఉన్నారు.



## మాతల్లిదండ్రులపేర్లతో కాంప్లెక్స్ కట్టేందుకు పది లక్షలు ఇస్తా చోళం వెంకయ్య



**బుచ్చి అక్టోబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీకి సంబందించిన స్థలంలో మా తల్లిదండ్రుల పేర్లు చోళం వెంకటేశ్వర్లు, చోళం సుబ్బరత్నమ్మ పేర్లతో షాపింగ్ కాంప్లెక్స్ కడితే అందుకు అయ్యే 10 లక్షల ఖర్చు పెటుకుంటానని చోళం వెంకయ్య కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కాంప్లెక్స్ కట్టి మున్సిఫాల్టీకి అప్పగిస్తానని చెప్పారు. కోవూరు శాసనసభ్యు రాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి కూడా తీసుకొని వెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు.దీనివల్ల మున్సిఫాల్టీకి నెలనెల ఆదాయం వస్తుందని వెంకయ్య తెలిపారు.తన అభ్యర్ధనను అంగీకరించాలని ఆయన కోరారు.

## కావలి ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త అమరాకు బిజెపి తీర్థం





**కావలి, అక్టోబరు 24 ప్రభాతవార్త** కావలి ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త అమరా వెంకట సుబ్బారావు బిజెపి పార్టీలో చేరి కమలం కండువ వేసుకున్నారు. గురువారం బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, నియోజకవర్గ కన్వీనర్ సి.వి.సి.సత్యంల ఆధ్వర్యంలో అమరా బిజెపి పార్టీలో చేరారు. ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త, జిఎస్టీ మెంబర్ అమరా బిజెపి పార్టీలో చేరడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసినట్లయింది. ఈ సందర్భంగా అమరా సుబ్బారావు మాట్లాడారు. తాను జిఎస్టీ మెంబర్‌గా రెండు పర్యాయాలుగా కొనసాగుతున్నానన్నారు. కావలి వస్త్ర రంగం అభివృద్ధికి పాటుపడుతూ అమరా బావుటాను ఎగురవేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. బిజెపిలో సభ్యత్వాలు ఎక్కువుగా నమోదు చేయించి పార్టీ అభివృద్ధికి పాటుపడతానన్నారు. దేశ ప్రజలకు సమర్ధవంతమైన పాలన అందిస్తున్న బిజెపి పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా వుందన్నారు. కావలి పట్టణంలో బిజెపి పార్టీ అభివృద్ధికి పాటుపడతానన్నారు. అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ కావలి వస్త్ర వ్యాపారవేత్త అమరా వెంకట సుబ్బారావు అనుచరగణంతో భారతీయ జనతా పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. ఇప్పటి వరకు కావలి పట్టణంలో పెద్దఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కావలి మున్సిపాల్టీ పరిధిలో దాదాపుగా 6 వేలు ప్రాథమిక సభ్యత్వాలు నమోదు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి మందా శ్రీనివాసులు, వాయుగండ్ల సుధీర్, కిసాన్ మోర్చ పట్టణ ప్రధాన కార్యదర్శి ముంగమూరి వెంకటరెడ్డి, దేవాండ్ల రాకేష్, అమరా మిత్ర బృందం మెంటా ఉదయ్‌భాస్కర్, చలువాది మురళీకృష్ణ, మెంటా వెంకట సత్యానారాయణ, గురజాల వెంకట రవికుమార్, పచ్చిపులుసు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణార్ధం రక్తదానం అభినందనీయం



**కావలి, అక్టోబరు 24 ప్రభాతవార్త** విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీస్ అమరవీరులకు నివాళిగా రక్తదానం చేయడం ఎంతైనా అభినందనీయమని కావలి డిఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. కావలి డిఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. డిఎస్పీ శ్రీధర్ మాట్లాడారు. రక్తదాతల్ని పేరుపేరున పలకరిస్తూ వారికి పండ్లు, జ్యూస్‌లు అందజేశారు. తక్కువ సమయంలో సమాచారం ఇచ్చినా ఇంతమంది రక్తదానానికి ముందుకు రావడం ఎంతో ఆశ్చర్యం కలిగించిందన్నారు. పోలీసులకు సంఘీభావం తెలిపిన వారందరికి అభినందనలతో కృతజ్ఞతలు తెలిపారు. కావలి ఒకటవ, రెండవ, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు యం.డి.ఫిరోజ్, కె.శ్రీనివాసులు, రాజేశ్వరరావు,పాపారావుల ఆధ్వర్యంలో పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, ఆటో కార్మికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సహా సబ్ ఇన్స్‌పెక్టర్లు, కానిస్టేబుళ్లు 150 మంది రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్, ప్రభుత్వ ఆసుపత్రి రక్తకేంద్రాల నిర్వాహకులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ స్వరూపరాణిల పర్యవేక్షణలో రక్తాన్ని సేకరించారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, కె.హరినారపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, రొటేరియన్లు నల్లూరి రవికుమార్, చంద్రశేఖర్, వి సేవ ఫౌండేషన్ వినయ్ కుమార్, రహీం ఛారిటబుల్ ట్రస్ట్ మహ్మద్ అబ్దుల్ హాలీం, ప్రియదర్శిని మహిళా మండలి ఖాదర్‌బీ, గుడ్‌మెన్ ట్రస్ట్ సోమిశెట్టి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## టార్గెట్ ను కచ్చితంగా పూర్తి చేయాలి ఎంపీడీవో అప్పాజీ



**ఉదయగిరి,అక్టోబర్ 24,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అప్పాజీ మహాత్మా గాంధీ ఉపాధి పనుల ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి పనులు 100 రోజుల కార్యక్రమాన్ని అందరూ కచ్చితంగా పూర్తి చేయాలని అందుకు తగ్గట్లుగా డిమాండ్లను రూపొందించుకొని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు.అనంతరం కొత్తగా ఉపాధి హామీ పనులకు నియమితులైన ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి ప్రతి ఒక్కరూ టార్గెట్లను పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు కృషి
### సిఈఓ జగదీష్ పటేల్ వెల్లడి



**ముత్తుకూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్ట్ ఉద్యోగులు, కార్మికుల, ఆరోగ్య పరిరక్షణకు ఆదాని కృష్ణపట్నం పోర్టు కృషి చేస్తుందని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఈఓ జగదీష్ పటేల్ పేర్కొన్నారు. గురువారం ఆదాని కృష్ణపట్నం పోర్ట్ లాజిస్టిక్స్ వర్కుషాప్‌లో మెగా వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఈవో మాట్లాడుతూ పోర్ట్ ఉద్యోగులు, కార్మికులు, ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించి వారి ఆరోగ్య పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హెల్త్ క్యాంపులు నిర్వహించడం వలన వారిలో ఉండే ఆరోగ్య సమస్యలను ముందుగా తెలుసుకుని అవసరమైన చికిత్సలు చేయించుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యం పై తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మెగా వైద్య శిభిరం నెల్లూరు అపోలో హాస్పిటల్ ఆదాని మెడికల్ సెంటర్ డాక్టర్లు శ్రీవర్ష, వీర రాఘవ ఆధ్వర్యంలో సుమారు 362 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. సిఒఓ రాజన్ బాబు, అడ్మిన్ హెడ్ గణేష్ వర్మ, మనీష్ దేవ్, లాజిస్టిక్ హెడ్ శ్రీధర్, వేణుగోపాల్ రెడ్డి, వివేక్ నారాయణ, మధుసూధన్, వేణు, మనోహర్ బాబు, వివిధ విభాగాలు హెచ్ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిలో కారుణ్య నియామకాలు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ కార్యాల యంలో జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఒకరికి జూనియర్ సహాయకునిగా, ఇద్దరికీ ఆఫీస్ సబార్డినేట్లుగా గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ సిఈవో పి. మోహన్ రావుతో కలిసి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో కారుణ్య నియామకపు ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభకు అర్జీలు వెలువ



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 24, ప్రభాతవార్త** ప్రభుత్వం రి సర్వే ప్రాజెక్టు పేరుతో చేపట్టిన గ్రామ సభలో వచ్చిన భూ సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తుందని తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. మండల మానేగుంట పాడు, ఆర్లపాడు గ్రామ సచివాలయాల్లో రీ సర్వే గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గతంలో భూ సర్వే వలన రైతు లు తమకు తక్కువ విస్తరణం వచ్చిందని కొందరు, హద్దులు మారాయని తదితర సమస్యల పరిష్కారానికి అనేక వచ్చాయన్నారు. రీ సర్వే కార్యక్రమం వలన భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా శాశ్వత పరిష్కారం కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చిన అర్జీల్లో చాపల గుంటలకు కోడి వ్యర్థాలు తరలిస్తున్నారని దానివలన దుర్వాసన వెదజల్లుతోందని, గ్రామ పంచాయితీకి ఎకరం పొలం ఉంది. దానిని కౌలుకు ఇస్తే వచ్చిన ఆదాయాన్ని పంచాయితీ అభివృద్ధి కోసం ఖర్చు చేసుకోవచ్చని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ, సర్వేయర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఈఈ




**కోవూరు, అక్టోబర్ 24 ప్రభాత వార్త** : కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాన్ని గురువారం ఈఈ రెడ్డయ్య ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన డీఈ ఎం. శ్రీనివాసులుతో జేజేఎం , ఓహెచ్ఎస్ఆర్ తదితర పనులకు సంబంధించి పురోగతి, తదితర విషయాలపై ప్రత్యేకంగా సమీక్షిం చారు. ప్రస్తుతం గ్రామాల్లో ఎక్కడైనా మంచి నీటి పైపులైన్లు లీకేజీలు ఉంటే అటువంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## పొదుపు మహిళలు మరింత అభివృద్ధిలోకి రావాలి



**కోవూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త** : పొదుపు మహిళలు ప్రస్తుతం సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించుకుని మరింత అభివృద్ధిలోకి రావాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులో సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం 19వ ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు గ్రూపుల అభివృద్ధికి ప్రభుత్వం బ్యాంకుల ద్వారా చేయూత ఇస్తుందని, వాటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా పొదుపు గ్రూపుల అధ్యక్షులు, వీవోఏలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో ప్రజలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు పొదుపు గ్రూపు అధ్యక్షులు కూడా తగు చొరవ తీసుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వ్యాపారాలపై సభ్యులు దృష్టి పెట్టేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ పొదుపు సంఘాల సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్తున్న సహకారాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల న్నారు. కోవూరు మండలాన్ని పొదుపు విషయంలో అగ్రగామిగా ఉంచేందుకు సమిష్టి కృషి జరపాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జనసేన నేత శ్రీనివాసులు, టీడీపీ నాయకులు మహేష్, ఏపీఎం సుబ్బరాజు, మండల సమైక్య కార్యదర్శి ధనమ్మలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాము, రాజశేఖర్, చైతన్యబాబు, శోభా, ఎఫ్ఈవో సైదా ఉన్నారు.

## పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి ఆనం అరుణమ్మ



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఉషరాణితో కలిసి చిన్న చెరుకూరు గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించారు. పాఠశాల సిబ్బందితో, విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని మౌలిక వసతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను డీఈఓతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు కీలకం



**కోవూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త** : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల అమలులో ఫీల్డ్ అసిస్టెంట్లు కీలకమని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం డ్వామా ప్రాజెక్టు పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లుతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం అమలులో జిల్లా వెనుకబడి ఉందన్నారు. ముఖ్యంగా లేబర్ బడ్జెట్ విషయంలో నెల్లూరు జిల్లా 26వ స్థానంలో ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ వారికి కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. అధిక శాతం నిధులు గ్రామాల్లో ఈ పథకం ద్వారానే అమలవుతున్నాయన్నారు. ముఖ్యంగా ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామాల్లో మంజూరైన పనులను ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం గ్రామ సభల్లో ఆమోదం పొంది అంచనాలు తయారు చేసి మంజూరైన పనులను గుర్తించి వాటిని వేగవంతం చేసేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రతి మండలంలో వెయ్యి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయిస్తే 36 మండలాల నుంచి ఇప్పటివరకు ఒక్క ప్రతిపాదన కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాటికి ప్రతి మండలంలో ఇంకుడు గుంతలకు సంబంధించి గ్రౌండింగ్ చేసేలా ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చేపట్టే పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి మండలంలో ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకుని కూలీలకు ఉపాధి కల్పించేలా తగు దృష్టి పట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా ఏపీడీ మృదుల, ఎంపీడీవో శ్రీహరిరెడ్డిలు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో ఐదు మండలాలకు సంబంధించిన ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## ముంగమూరు క్రాస్‌రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం...ఒకరు మృతి



**బిట్రగుంట, అక్టోబరు 24 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు క్రాస్ రోడ్డు వద్ద గ్రీన్‌పార్కు నుండి రాంగ్ రూట్‌లో గౌరవరంకు మోటార్‌సైకిల్‌పై వెళ్తున్న దనియాల విజయ్‌కుమార్(22) మోటార్‌సైకిల్ కిందపడటంతో మృతి చెందగా మరో యువకుడు బొత్తల వినయ్ తీవ్రంగా గాయపడ్డాడు. వీరిరువురు కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళా శాలలో ఇంజనీరింగ్ 4వ సంవత్సరం చదువుతున్నారు. దనియాల విజయ్‌కుమార్ కలువాయి మండలం వేదనవర్తి గ్రామానికి చెందిన వాడు. గాయపడిన యువకుడిని వైద్య చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించడంతో పాటు మృతి చెందిన విజయ్‌కుమార్ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. బిట్రగుంట ఎస్ఐ భోజ్యానాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అందరికీ తగున్యాయం జరుగుతుంది; కాకర్ల సురేష్



**కలిగిరి, అక్టోబర్24, ప్రభాతవార్త**:నేషనల్‌హైవే రోడ్డుపనులు ఇళ్లు, షాపులు కోల్పోయిన బాదితులకు తగున్యాయం జరుగుతుందనీ, ఎవ్వరూ ఆందోళనచెందాల్సిన పని లేదని ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. హైవే పనుల్లో బాగంగా గురువారం యంఎల్ఏ మండల కేంద్రమైన కలిగిరిలో హైవే రోడ్డువల్ల భవనాలు, షాపులు కోల్పోయే బాదితులతో మాట్లాడారు. అదేవిధంగా రోడ్డు వెడల్పు విషయంలో ఎవరికి ఇబ్బందులు ఉన్నాయి, రోడ్డుకు ఎక్కడెక్కడ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అనేవిషయాలపై యంఎల్ఏ అధికారులతోనూ బాదితులతోనూ స్వయంగా కలసి మాట్లాడారు. ఈసందర్భంగా బాదితులు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు కార్యక్రమంవల్ల తాము చాలా ఇబ్బందులు పడుతామని తెలియ జేశారు. అంతేగాక ప్రస్తుతం కలిగిరికి కొంతమేర బయట పనులు చేసేందుకు రోడ్డు అధికారులు, కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారని అయితే కొంత ఊరిలోకి కూడా భవనాలు తొలగించి పనులు మొదలు పెడుతున్నట్లు తెలిసిందన్నారు. ప్రస్తుతం కలిగిరిలో రోడ్డుపనులు చేయనందున మా బిల్డింగులుకూడాప్రస్తుతం కూలగొట్టేవని ఆపి మిగిలిన పనులు పూర్తిచేసుకోవాలన్నారు. దీనికి అధికారులు యంఎల్ఏతో మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణంలో రోడ్డుకు రెండువైపులా డ్రైనేజిపనులు చేయవలసి ఉందని దానివలన కలిగిరిలోకూడా రోడ్డుపనులు చేయవలసి వస్తుందన్నారు. దీనిపై స్పందించిన యంఎల్ఏ బాదితులకు సాధ్యమైనంతవరకు అన్యాం జరక్కుండా చూడాలని మండల తాసిల్దారు , హైవేఅధికారులకు తెలియ జేశారు. దీనిపై ఒక నివేదిక తయారు చేయాలని తెలియ జేశారు. ఇదేవిషయమై హైవే అధికారులను వివరణ కోరగా వివరణ ఇచ్చేందుకు విముఖత వ్యక్తపరచి వచ్చిన వాహనంలో వెళ్లిపోవడం ప్రజల్ని నాయకుల్ని విస్మయం కలిగించింది.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారురవీంద్రబాబు, యస్ఐఉమాశంకర్,టిడిపి మండల కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బొల్లినేని రామారావు, చీమల తాతయ్య,చింతంరెడ్డి వెంకట సుబ్బారెడ్డి,నిశ్శంకర సురేష్,జూప ల్లిరాజా,మొక్కా హజరత్, బుజ్జయ్య,
వెంగపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్‌లో ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు




**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** తమ ఆసుపత్రిలో మహిళలకు ఉచిత కన్సల్టేషన్‌తో పాటు బ్రెస్ట్ క్యాన్సర్‌కి సంబంధించిన రూ.2,800 విలువైన మామోగ్రామ్ లాంటి స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా చేస్తున్నామని, ఇలాంటి అవకాశాన్ని ఏ కార్పొరేట్ హాస్పిటల్లో అందించడం లేదని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టరన బిందు భార్గవిరెడ్డి తెలిపారు. గురువారం సంబంధించిన పోస్టర్లను ఆసుపత్రిలో డాక్టర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ బిందు భార్గవిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ కేసులు ప్రథమ స్థానంలో ఉన్నాయన్నారు. రానున్న రోజనుల్లో ప్రతి 8 మంది మహిళల్లో ఒకరికి రొమ్ము క్యాన్సర్ రానున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసిందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజలు ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన అక్కడ క్యాన్సర్‌ను జయిస్తున్నారన్నారు. అవగాహన లేకపోవడం వల్ల, తగిన ముందస్తు పరీక్షలు చేయించుకోకపోవడం వల్లనే ఇండియాలో బ్రెస్ట్ క్యాన్సర్ రోగులు పెరిగిపోతున్నారన్నారు. మొదటి, రెండో దశల్లో క్యాన్సర్ గుర్తిస్తే పూర్తిగా నయం చేసేందుకు వీలవుతుందన్నారు. లేదంటే ఇబ్బందులు తప్పవన్నారు. మహిళలు తమ రొమ్మును స్వీయ పరీక్ష చేసుకోవాలని, చేతికి ఏమైనా గడ్డలాగా అనిపిస్తే తక్షణమే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. ఒకటి, రెండు సింపుల్ పరీక్షలతో క్యాన్సర్ ఉందో లేదో తెలుసుకోవచ్చన్నారు. తొలి దశలో గుర్తిస్తే తక్కువ ఖర్చుతో వైద్యం ద్వారా బాగుచేయవచ్చన్నారు. అందువల్ల మహిళలు 30 ఏళ్ల నుంచి రొమ్ము పరీక్షలు చేసుకోవాలన్నారు. 10 ఏళ్ల తర్వాత రెండేళ్లకోసారి, మోమోగ్రఫీ, 50 ఏళ్ల తర్వాత సంవత్సరానికి ఒక పా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రపంచ బెస్ట్ క్యాన్సర్ అవగాహన మాసాన్ని పురస్కరించుకుని పేద మహిళలను దృష్టిలో ఉంచుకుని ఈ ఉచిత స్కీనింగ్ పరీక్షలను తమ యాజమాన్యం ప్రకటించిందన్నారు. అంతే కాకుండా ఇక మీదట ప్రతి మంగళవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ఇన్సూరెన్స్ వారికి క్యాన్సర్ సేవలందిస్తున్నాయని ఇవి చేసి వారికి తక్కువ ఖర్చుతోనే సేవలందిస్తున్నాయన్నారు. ప్రపజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అంకాలజిస్టులు డాక్టర్ రంగరామన్, డాక్టర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

## నాడునేడులో భారీ అవినీతి
### - రూ.1805 కోట్లు దోపిడి



**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త -వైద్యం** వైసీపీ ప్రభుత్వం హయాంలో జరి గిన నాడు-నేడు పనులలో కోట్లాది రూపాయల భారీ అవినీతికి ఆ పార్టీ నాయ కులు పాల్పడ్డారని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆరోపించారు. గురువారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు- నేడు పథకంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. పాత వాటికే రంగులు వేసి కొత్తవి కట్టినట్లు బిల్లులు చేసి దోచుకున్నారన్నారు. స్థానికంగా తక్కువ ధరకే దొరికే మెటీరియల్‌ను కూడా సెంట్రల్ పోక్యూర్మెంట్ పేరతో నాసిరకం మెటీరియల్‌న ఎక్కువ దరకు సరఫరా చేసి, స్థానికంగా దొరికే మెటీరియల్‌ను కూడా రాష్ట్రస్థాయిలో సెంట్రల్ పోక్యూర్‌మెంట్ పేరుతో టెండర్లు పిలిచి వారికి ఇష్టమైన వారికి టెండర్లు కట్టబెట్టారు. ఈ మెటీరియల్ టెండర్లలో కూడా పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్నారు. విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం రూ.2560 కోట్లు గ్రాంట్‌గా ఇచ్చింది. సర్వశిక్షా అభియాన్ పథకం కింద రూ.1000 కోట్లు గ్రాంటుగా ఇచ్చింది. వరల్డ్ బ్యాంకు రూ.700 కోట్లు, నా బార్డు రూ.1800 కోట్లు మొత్తం కలిపి 6 వేల కోట్లకు పైగా నిధులు వచ్చాయి. అయితే ఈ నిధులను కూడా నాటి ప్రభుత్వం సక్రమంగా వినియోగించలేదు. దీనిలో రూ.1805 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు కేంద్రం తేల్చిందని, ఇంకా పనులు చేసిన వారికి, మెటీరియల్ సరఫరా చేసిన వారికి దాదాపు రూ.2400 కోట్లు బకాయిలు ఉన్నాయని, ఈ పనులు కోసం కేంద్రం ఇచ్చిన గ్రాంట్‌లను ఇతర సంస్థలు ఇచ్చిన నిధులను నాటి ప్రభుత్వం దారి మళ్లించింది. అదే విధంగా చాలా పాఠశాలల్లో నాడు నేండు కింద చేపట్టిన పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. దీని వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఇటీవల నెల్లూరు కేఎన్ఆర్ మున్సిపల్ పాఠశాలలో కూడా ఒక విద్యార్థి మృతి చెందాడని, రాష్ట్ర ప్రభుత్వం వైసీపీ పాలనలో జరిగిన నాడు- నేడు పనులపై సమగ్ర విచారణ జరిపి, ఈ పథకంలో జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి చేజర్ల విజ్ఞప్తి చేశారు.

## హెల్త్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు జిల్లా లెప్రసి ఎయిడ్స్, టీబీ ఆఫీసర్ డాక్టర్ షేక్ ఖాదర్‌వల్లి గురువారం నగరంలోని రాజాగారి వీధి, మల్లిఖార్జునపురం అర్బన్ హెల్త్ సెంటర్స్‌ని ఆకస్మికంగా తనిఖీలు, ఈ తనిఖీల్లో భాగంగా అడిషనల్ డీఎంహెచ్ఓ మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సెంటర్లో లో జరిగే ప్రెసెంట్ టీబీ ఎగ్జామినేషన్స్‌ని టీబీ నోటీఫికేషన్, టీబీ కార్డ్స్ ని వెరిఫై చేశారు. దీనికి సంబంధించి అర్బన్ సెంటర్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. మల్లిఖార్జునపురం లో జరిగే అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీబీ నివారణ సిబ్బంది, యుపీహెచ్‌సీ ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామంలోని సమస్యల పరిష్కారం కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** నియోజకవర్గ పరిధిలోని పెనుబర్తి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గురువారం రెవెన్యూ అధికారులతో కలిసి గ్రామంలో రూరల్ టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ ట్యాంపరింగ్, రికార్డుల తారుమారుపై అధికారులు గ్రామ స్థాయిలో ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామ స్థాయిలో జరిగే రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులు పాల్గొని, సమస్యలకు పరిష్కారం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎంఆర్ఓ లాజరస్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రవీంద్ర రెడ్డి, టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, దినేష్ రెడ్డి, ఏలూరు శ్రీనయ్య, సుమంత్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి, వాసు, రవి, ప్రసాద్, కేతి రమేష్ రెడ్డి, చల్ల సుధీర్, అలగలమల్లి, తాండ్ర పెంచలయ్య, పోలయ్య, నాగేంద్ర, పందయ్య, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.